జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

బుధవారం 15,ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## సిఐఎస్ఎఫ్ పోలీసులతో శంషాబాద్ విమానాశ్రయంలో వ్యక్తి హల్చల్

**-ఎయిర్‌పోర్టులో తిరుగుతుండగా వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సిఐఎస్ఐ పోలీసులు**

**-ప్రేమ, పెళ్లి పేరుతో అమాయకుల యువతిలే టార్గెట్**

**-కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన ఎయిర్పోర్ట్ పోలీసులు**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) శంషాబాద్ ఎయిర్పోర్టులో సిఐఎస్ఎఫ్ డ్రెస్ వేసుకొని ఎయిర్పోర్ట్ లో హల్చల్ చేస్తున్న గా పోలీసులకు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకోవడంతో ఓ నకిలీ సీఐఎస్ఎఫ్ అధికారి గుట్టు రట్టైంది.శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ తెలిసిన వివరాల ప్రకారం



### బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జేఎంఆర్ నాయకులు

బోయిన్ పల్లి, ఏప్రిల్ 14.(ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చింతల్ బస్తీ, పెద్ద తుకట్ట, న్యూ బోయిన్‌పల్లి వార్డు--1లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

## కమీషనరేట్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**-సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్**



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ,ఇతర ఉన్నతాధికారులు మరియు పోలీసు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశానికి అంబేద్కర్ చేసిన అసమాన సేవలను,రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఆయన

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్‌రెడ్డి, ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**

**-అగ్నిమాపక కేంద్రంలో అవగాహన కల్పిస్తూ పోస్టర్ విడుదల**



చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, అగ్నిమాపక సీఐ ఎం. రవీందర్ రెడ్డి సూచించారు. అగ్నిప్రమాద వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల అగ్నిమాపక కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు ఎక్కువగా అజాగ్రత్త వల్లే జరుగుతున్నాయని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.1944 ఏప్రిల్ 14న ముంబయి విక్టోరియా డాక్ యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం ప్రజల్లో అవగాహన

## మైక్రోబియోమ్ ఆధారిత మట్టి రోగనిరోధకత ద్వారా బంగాళాదుంప ఎకోసిస్టమ్



# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## -కార్పొరేటర్ రాధం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి:** డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్... రాజీవ్ గృహకల్పలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మహనీయులు అంబేద్కర్ గారి విగ్రహానికి ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్థానికవాసులుకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవీణ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రొఫెసర్ పశునూరి రవీందర్, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గఫుర్, సాయన్న, ఆరంభ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు రవీందర్ రాథోడ్, హరి, నీలకంఠ రెడ్డి, వెంకటేష్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీకాంత్ దేవులపల్లి, రవీందర్, మహేందర్, సుధాకర్, సారయ్య గౌడ్, కుమార్, బాలు, శ్రీకాంత్, నాగరాజు, శీను, సత్తర్, సాయి, పట్లోళ్ల నర్సింహా, జానీ, షకీల్, కుమార్, విజయ్, రాజు, మహేందర్ సింగ్, రమణ, నాగి రెడ్డి, సత్యనారాయణ, జనార్దన్, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, కుమారి, సుజాత, సౌజన్య, రోజా రాణి, జయ, సబియా, జయమ్మ, గౌసియా, ఫాతిమ, సరిత, రాజమణి, సత్యమ్మ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 135వ డాక్టర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు

## - బిజెపి నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మారబోయిన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి మారబోయిన రవికుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజిత్ కుమార్ సేనాపతి, మాజీ కౌన్సిలర్లు రాఘవేంద్ర రావు, మంగళి వెంకట రమణయ్య, డివిజన్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి....స్థానిక గంగారం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి మాటాడుతూ... కుల వివక్ష, అసమానతలు పోవాలంటే, అంబేద్కర్ చెప్పిన ఒకే మంత్రం చదువు, చదువు, చదువు, చదివించు ఆ చదువు తర్వాత పోరాడి గెలిచే తెలివి, శక్తి అలవడి, తరాల అంతరాలు కనుమరుగై పోవడంతో పాటు సమసమాజ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్, బోయిని మహేష్ కుమార్ యాదవ్, నాగం రాజశేఖర్, నూనె సురేందర్, వనమా శ్రీనివాస్ గుప్త, అమరేంద్ర ప్రతాప్ సింగ్, రాకేష్ దూబే, పగడాల వేణుగోపాల్, చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, గొల్లపల్లి రాంరెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాస్ ముదిరాజ్, అర్జున్ తోపాటు బిజెపి మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

## - అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసిన ఏనుగుల తిరుపతి

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా అన్ని వర్గాలు, మతాలు, కులాలకు అతీతంగా పండుగలా జరుపుకునే రోజు అయిన ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఓల్డ్ బోయినిపల్లి భారతీయ జనతా పార్టీ శాఖ తరపున ఘన నివాళులు అర్పిస్తూ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిన్ననాటి నుంచే కుల వివక్షను ఎదుర్కొని అంటరానితనం, అస్పృశ్యతపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సమాన సమాజ స్థాపన కోసం మహిళల హక్కులు, కార్మికుల హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. అంత్యోదయ సిద్ధాంతం ద్వారా సమాజంలోని చివరి వ్యక్తికీ రాజ్యాంగ ఫలాలు అందేలా కృషి చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయునికి ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని బలపరిచారని, ఓటు అనే



ఆయుధం ద్వారా ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన ప్రజలను చైతన్య పరిచారని పేర్కొన్నారు. కుల, వర్గ, వర్ణ, మత భేదాలు లేని సమాన సమాజ నిర్మాణం జరగాలని ఆశించిన మహనీయుడు అంబేద్కర్ కలలు కన్న నవ భారత నిర్మాణానికి మనమందరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, పప్పు పటేల్, రాజు గౌడ్, దామోదర్ వర్మ, వేణుగోపాల్ రెడ్డి, శేఖర్, రమేష్, అమర్, సాయి కార్తీక్, హర్జీత్ సింగ్, అంజన్న, ముఖేశ్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రోబియోమ్ ఆధారిత మట్టి రోగనిరోధకత ద్వారా బంగాళాదుంప ఎకోసిస్టమ్

## - ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు హైదరాబాద్‌కు చెందిన బయో ఏస్తేటిక్స్‌తో హైఫార్మ్ భాగస్వామ్యం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** హైఫన్ ఫుడ్స్‌కు చెందిన అగ్రిబిజినెస్ యూనిట్ అయిన హైఫార్మ్, భారతదేశంలో బంగాళాదుంప విత్తన ఉత్పత్తి, ప్రాసెసింగ్ విలువ గొలుసులో ప్రముఖ సంస్థగా నిలిచింది. ఇది స్థిరమైన వ్యవసాయ పరిష్కారాలలో ప్రత్యేకత కలిగిన హైదరాబాద్‌కు చెందిన బయోటెక్నాలజీ పరిశోధనా సంస్థ శ్రీ బయో ఏస్తేటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం, భారతదేశ బంగాళాదుంప పరిశ్రమకు ప్రత్యేకంగా అనుగుణంగా ఉండే మైక్రోబియోమ్ ఆధారిత మట్టి రోగనిరోధకత మోడల్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేసి పరీక్షించనున్నారు. ఈ ప్రత్యేక భాగస్వామ్యం విత్తన బంగాళాదుంప ఉత్పత్తి, ప్రాసెసింగ్ నాణ్యతలో ఉన్న ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా మట్టి ద్వారా వచ్చే వ్యాధులు, దిగుబడి మార్పులు ప్రాసెసింగ్ సమయంలో అధిక రిజెక్షన్ రేట్లను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీ బయో ఏస్తేటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ కెఆర్కే రెడ్డి మాట్లాడుతూ... బంగాళాదుంప విత్తన ప్రాసెసింగ్ వ్యవస్థకు అధిక స్థాయి స్థిరత్వం, వ్యాధి నియంత్రణ, నాణ్యత అంచనా అవసరం. ఇవి కేవలం ప్రతిస్పందనాత్మక విధానాల ద్వారా సాధ్యం కాదు. హైఫార్మ్‌తో ఈ భాగస్వామ్యం ద్వారా స్వీఫ్ట్ టిఎం ప్లాట్‌ఫారమ్‌ను అధిక పనితీరు కలిగిన వ్యవసాయ వ్యవస్థలో ప్రవేశపెడుతున్నాము. ఇక్కడ మైక్రోబియోమ్ ఆధారిత జోక్యాలు విత్తన ఆరోగ్యం మరియు ప్రాసెసింగ్ ఫలితాలపై నేరుగా ప్రభావం చూపగలవు అని అన్నారు. హైఫార్మ్ సీఈఓ ఎస్. సౌందరరాజన్ మాట్లాడుతూ... హైఫార్మ్‌లో మా దృష్టి ఎప్పటికీ స్థిరమైన, ప్రాసెసింగ్‌కు అనుకూలమైన బంగాళాదుంప ఎకోసిస్టమ్‌ను నిర్మించడంపైనే ఉంది. ఇది విత్తనం నుంచి ప్రారంభమై, తుది నాణ్యమైన ఉత్పత్తితో ముగుస్తుంది. శ్రీ బయో




ఏస్తేటిక్స్‌తో ఈ భాగస్వామ్యం ద్వారా వ్యవసాయంలో అత్యంత ముఖ్యమైన అంశమైన మట్టి ఆరోగ్యాన్ని మరింత శాస్త్రీయంగా, ముందస్తు విధానంలో పరిష్కరించగలుగుతున్నాము. మైక్రోబియోమ్ ఆధారిత తెలివిని విత్తన ఉత్పత్తి, పంట అభివృద్ధిలో కలపడం ద్వారా మరింత సమానత్వం, తక్కువ రిజెక్షన్ రేట్లు, అధిక ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని సాధించడానికి కృషి చేస్తున్నాము అని తెలిపారు.

# బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జేఎంఆర్ నాయకులు**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 14.(ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చింతల్ బస్తీ, పెద్ద తుకట్ట, న్యూ బోయిన్‌పల్లి వార్డు--1లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని షెడ్యూల్ క్యాస్ట్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, జేఎంఆర్, స్థానిక నాయకులు, యువజన ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి ఆర్ ఫౌండేషన్‌ను సందర్శించిన మాజీ మంత్రి ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, కొండాపూర్ లోని సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమశీ, నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం, సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ, చిల్డ్రన్స్ లైబ్రరీ, సీ ఆర్ పాలీ క్లినిక్ ఉ డయాగ్నస్టిక్ సెంటర్, మహిళా సంక్షేమ కేంద్రాలను సందర్శించారు. సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కే నారాయణ స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి మాజీ ఎమ్మెల్యే, ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ కుమార్, కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి వి చెన్నకెశవరావు, సీ ఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కే రజని, డాక్టర్. అరుణ, వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు ఎన్ రాజేంద్ర రావు, మల్లంపాటి వెంకటేశ్వరరావు, వి సాంబశివరావు, ఐ. అరుణకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సి ఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న పలువురిని కలిసి పరామర్శించారు. సి ఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సామాజి సేవా కార్యక్రమాల విస్తరణకు తమ వంతు సహాయం అందజేస్తానని తెలిపారు.

# రెసోనెన్స్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** మాధాపూర్‌లోని రెసోనెన్స్ కాలేజీ క్యాంపస్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సంస్థ రెసోనెన్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు నర్రా, సీఓఓ మార్కండేయ, జీఎం మల్లేష్ ఇతర అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు నర్రా మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆలోచనలు నేటి యువతకు ఎంతో ప్రేరణనిస్తాయని తెలిపారు. సమాజంలో సమానత్వం, విద్య ప్రాముఖ్యతపై ఆయన చేసిన కృషిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రేరణాత్మకంగా సాగి, అందరిలోనూ సామాజిక బాధ్యత, సమానత్వ భావనను మరింత బలపరిచింది.

## కమీషనరేట్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### -సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ,ఇతర ఉన్నతాధికారులు మరియు పోలీసు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన అసమాన సేవలను,రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని,రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ ఏడీసీపీ షమీర్,సి ఎస్ డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతురావు, ఆర్ఐ లు రామారావు, వీరలింగం, అనిల్,నాగరాజు రెడ్డి,నాగరాజు, వీరారెడ్డి,బి.డి టీమ్ సభ్యులు, స్పెషల్ పార్టీ సిబ్బంది,సి.ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది మరియు కమీషనరేట్ కార్యాలయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం ప్రాంతంలో శితాళమ్మ బొడ్డురాయి రెండో వార్షికోత్సవం ఘనంగా



**అల్వాల్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** మచ్చబొల్లారం మార్కెట్ ప్రాంతంలో వెలసిన శితాళమ్మ బొడ్డురాయి రెండో వార్షికోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈరోజుతో రెండు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణలతో వేడుకలు ఆరంభమయ్యాయి. గణేష్ గుడి సమీపంలో ఉన్న పోతలింగం బొడ్డురాయి కి అభిషేకం నిర్వహించబడింది ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్థుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. అలానే కాటమరాయుడు బొడ్డురాయి ప్రతిష్టాపనతో ఈ ప్రాంతం మరింత పుణ్యక్షేత్రంగా మారింది. స్థానికులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఊరిలోని పెద్దలు, అక్కాచెల్లెళ్లు కలిసి శితాళమ్మ పేరుతో ప్రత్యేక అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. “అమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా మనందరికీ ఉండాలని” కోరుకుంటూ భక్తులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సర్వేష్‌యాదవ్ స్థానిక ప్రజల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ బొడ్డురాయి ఉత్సవం, ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించుకోవాలని గ్రామస్థులు సంకల్పించారు.
జై శితాలమ్మ తల్లికి జై!

## దళితులకే కాదు.. దేశంలో పుట్టిన ప్రతీ ఒక్కరికీ అంబేద్కర్ దేవుడే

### కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి



**బాలానగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** అనేక కష్ట సుఖాలకు ఎదురొడ్డి నిలబడి, సమాజంలో చిత్కారాలు అవమానాలు ఎదుర్కొని తన లక్ష్యాన్నే గమ్యంగా మార్చుకుని అనేక ఉన్నత చదువులు చదువులు చదివి భారత దేశానికే రాజ్యాంగాన్ని రాసి శభాష్ అనిపించుకున్న డా. బి. ఆర్. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుదాం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బాలానగర్ శోభనా సెంటర్ లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో శోభన బస్ స్టాప్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. అంబేద్కర్ కేవలం ఒక దళిత వర్గానికి మాత్రమే దేవుడు కాదని భారత దేశంలో పుట్టిన ప్రతీ వ్యక్తికీ ఆయన దేవుడేనని అభివర్ణించారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు రూ. 50 వేలు విరాళాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం!

### - ఆయన ఆశయాలే సమాజ ప్రగతికి పునాది

### - బిజెపి జిల్లా నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** సమానత్వం, న్యాయం, విద్య కోసం డా. బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల అమలే సమాజ ప్రగతికి పునాది అని బీజేపీ జిల్లా నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, దయాకర్, కరికే మీనాక్షి సత్యనారాయణతో కలిసి ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. వైభవ్ రెడ్డి మాట్లాడుతూ.. సమానత్వం, న్యాయం, విద్య కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాల అమలే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకే బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు. సమాన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, మాణిక్య రెడ్డి, కృష్ణ గౌడ్, గౌతురి శంకర్, శర్వలింగం, పతి సత్యనారాయణ, బాల్ రెడ్డి, బండారు చంద్రశేఖర్ రెడ్డి, అల్లాడ అభిషేకర్ రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహ రెడ్డి, వడ్డే గణేష్, మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాకేష్, శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్, యాదయ్య, భీమ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, వెంకటేష్, అక్షయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# లండన్ అంబేద్కర్ యూనివర్సిటీలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### -ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** లండన్‌లో డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హాజరై, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ లండన్‌లో ఉన్న సమయంలో సంఘానికి ఉపయోగపడే పనులు చేశారు. ఆయన జీవితం లో లండన్ ఒక కీలకమైన దశగా చెప్పవచ్చు. లండన్ స్కూల్ అఫ్ ఎకనామిక్స్ లో ఆర్థిక శాస్త్రంలో (ఎకనామిక్స్ ) చదివారు గ్రే ఇన్ లో న్యాయ విద్య (లా ) అభ్యసించారు ఆ య ం న ఎకానామిక్స్‌లో డాక్టరేట్ ( డీఎస్సీ) కూడా పొందారు. అలాగే భారత ఆర్థిక వ్యవస్థపై పరిశోధనలు బ్రిటిష్ పాలనలో భారతదేశ ఆర్థిక పరిస్థితులపై లోతైన పరిశోధనలు చేశారు. “థ ప్రాబ్లెమ్ అఫ్ థ రూపీ ” వంటి ప్రముఖ గ్రంథాన్ని రచించారు న్యాయవేత్తగా తయారీ లండన్‌లో బర్రిస్టర్ గా శిక్షణ పొందారు తరువాత భారతదేశంలో గొప్ప న్యాయవేత్తగా ఎదగడానికి ఇది బలమైన పునాది అయ్యింది సామాజిక దృక్పథం అభివృద్ధి యూరప్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలు సమానత్వ భావనలు ఆయన ఆలోచనల పై ప్రభావం చూపాయి. భారతదేశంలో అణగారిన వర్గాల కోసం పోరాడే సంకల్పం మరింత బలపడింది. రాజకీయ అవగాహన పెంపు బ్రిటిష్ పాలన విధానాలు, చట్టాలు గురించి లోతుగా అధ్యయనం చేశారు ఇది తరువాత భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకంగా ఉపయోగపడింది . లండన్‌లో అంబేద్కర్ విద్య, పరిశోధన, మరియు ఆలోచనా పరంగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు అదే ఆయనను తరువాత భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిపింది అని ఆయన అన్నారు.

# దేశానికే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దిక్సూచి

### -రాజ్యాంగాన్ని రాసి ప్రతి ఒక్కరికి హక్కు కల్పించిన నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### --చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

### -రాజేంద్రనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ళ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** దేశానికే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దిక్సూచి అని చేవెళ్ళ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన దారిలోనే దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ సేవలు అపారమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, వై శ్రీధర్, కొమురయ్య మల్లేష్ యాదవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు దాసరి నరేష్ జంగయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, దయానంద్, శివ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోనిలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి, అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు, అంబెడ్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

**- సామాన్యుడి నుంచి శిఖరానికి... యువతకు మార్గదర్శి**

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**



**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్గారి విజయ్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు సువర్ణ చందు, దూత మల్లేష్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, మంగమ్మ మల్లేష్, పార్టీ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అణగారిన వర్గాల కోసం పోరాడుతూ సామాన్య కుటుంబం నుంచి దేశ రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి ఆయన కలలు కన్నా సమాజం కోసం కృషి చేయాలన్నరు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, అనంత్ రెడ్డి, శంకరయ్య, తలారి యాదయ్య, చాకలి కృష్ణ, సిద్ధి బాలకృష్ణ, పెద్దోళ్ల గోపాల్, ఎండి జావేద్, ఎల్లయ్య, బ్యాగరి సత్తయ్య, ఉరడీ రామ్ ప్రసాద్, ఉపేందర్ రెడ్డి, అత్తిలి భాస్కర్ రెడ్డి, మహేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ రవికుమార్, గుత్తి మల్లేష్, ఒగ్గు సురేష్, మద్దెల నాని, ఆసిఫ్, సాయి, మజార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

**- 135 జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన**

**- రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతి ని పురస్కరించుకొని ఉప్పల్ సర్కిల్లో ని పలు డివిజన్లో అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన .బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికిచిల్కానగర్ డివిజన్లోని షెడ్యూల్ కులాల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి ఈస్ట్ కళ్యాణపురి వార్డు ఆఫీస్ ప్రాంతంలో సందీప్ భూషణ్ వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు, అదేవిధంగా ఉప్పల్ చౌరస్తాలో మేడ్చల్ మల్కాజ్గిరి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు . అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూసామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారుభారతరత్న డా॥ బి. ఆర్ అంబేద్కర్ జయంతి నేడు ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు భారతరత్న అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన అపర మేధావి డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పిసున్నాను ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత మేధావి, భారత రాజ్యాంగ రూపశిల్పి, సమ సమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్బంగా వారికి ఇవే మా ఘన నివాళులు అని కొనియాడారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ బింగి శ్రీనివాస్ మాస శేఖర్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్ అశోక్ చారి ,సుందర్, ఎండి షఫీ ,ఎండి హనీఫ్, నర్సింగ్ నేత,శ్యామ్,బాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే ఘనమైన నివాళి

**- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు**

**-పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**- పిజెటిఎయులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు రిజిస్ట్రార్ డాక్టర్ జి. ఈ. సి. హెచ్. విద్యాసాగర్, విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి, ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని ఈ సందర్భంగా అన్నారు. అంబేద్కర్ అందరి మనిషే కాకుండా ఆయన విశ్వ మానవుడని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కట్టుబడి, రాజ్యాంగ స్ఫూర్తితోనే అనేక సంస్థలు పనిచేస్తున్నాయని, కుల, మత, ప్రాంతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు ఆ ఫలాలను పొందుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సిహెచ్ విద్యాసాగర్ తో పాటు, పలువురు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ మార్గంలోనే నడవాలి

**--కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటీ రాజు ముదిరాజ్**

**- శంషాబాద్ లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులు అర్పించిన నీరటీ రాజు ముదిరాజ్**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ మార్గంలోనే నడపాలని శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటీ రాజు ముదిరాజ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శంషాబాద్ ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటీ రాజు ముదిరాజ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన దారిలోనే దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ సేవలు అపారమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్,ఆర్జీఐఏ సిఐ సంజీవ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్త, మహేందర్ రెడ్డి, చెన్నం అశోక్,ఆయిల్ కుమార్,నందు, మురళి యాదవ్, టిడిపి జంగయ్య, నగేష్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా** రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లోని బస్ స్టాండ్ చౌరస్తా లో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలలో అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ మహనీయుడు చూపిన బాటలో యువకులందరూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతల్ నంద కిషోర్ గుప్తా, ప్రశాంత్, శ్రీధర్, ఉత్సవ కమిటీ సభ్యులు, శంషాబాద్ స్థానిక ముఖ్య నాయకులు బతుకు శ్రీనివాస్ యాదవ్, వంశీ యాదవ్, రాహుల్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన చిన్నా మల్లారెడ్డి

### - అన్న వితరణ, పండ్ల పంపిణీ



**మేడ్చల్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** సమ సమాజ నిర్మాణానికి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని పూడూరు కిష్టాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జిహెచ్ఎంసి కాంగ్రెస్ కమిటీ మాజీ జనరల్ సెక్రటరీ చిన్నా మల్లారెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బాబా సాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కిష్టాపూర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్న వితరణ, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చిన్నా మల్లారెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా జి. చిన్నా మల్లారెడ్డి మాట్లాడుతూ.. అణిచివేతకు గురైన వర్గాల నుంచి ఉద్భవించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణం కోసం, బలహీన, పేద వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప సామాజిక, రాజకీయ, ఆర్థికవేత్త బాబాసాహెబ్ అని తెలిపారు. కుల నిర్మూలన కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగశీలి, స్ఫూర్తిప్రదాత బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. మానవ చరిత్రలోనే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల్లో అంబేద్కర్ ఒకరని, భారత దేశ ప్రజల సమస్యలను ఆయన అర్థం చేసుకున్నంతగా మరెవరూ అర్థం చేసుకోలేదని చెప్పారు. కార్యక్రమంలో పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు..

## 135వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్వాల్‌లో ఘన కార్యక్రమం

### - సిఐ ప్రశాంత



**అల్వాల్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలో 135వ డ్. బి . ర్ అంబేద్కర్జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచబడ్డాయి. ఈ సందర్భంగా అల్వాల్ సిఐ ప్రశాంత్ గారు అంబే ద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ గారి సేవలను ఈ సందర్భంగా స్మరించుకు న్నారు .ఈ వేడుకలలో భాగంగా సిఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో "అరెవ్ --అలైవ్ " అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో చట్టాల పట్ల గౌరవం, సమాజంలో బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ లైట్లు, రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే వేగ పరిమితులను గౌరవించడం, మొబైల్ ఫోన్ వినియోగం తగ్గించడం వంటి అంశాలపై కూడా ప్రజలకు సూచనలు ఇచ్చారు. యువత ముఖ్యంగా బాధ్యతగా వ్యవహరించాలని, తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సిఐ ప్రశాంత్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల ప్రకారం సమానత్వం, క్రమశిక్షణ, చట్టపాలనను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ ఐ రాఘవేంద్ర, పోలీస్ శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని హామీ ఇచ్చారు. మొత్తానికి, అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వ?

# అణగారిన వర్గాలకు రాజ్యాంగంతో సమాన హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### -జేఎన్టీయూహెచ్ విద్యార్థి ఐకాస రాష్ట్ర చైర్మన్, డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రతిభ పురస్కర్ అవార్డ్ గ్రహీత ఎరవెల్లి జగన్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** అణగారిన వర్గాలకు రాజ్యాంగంతో సమాన హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని జేఎన్టీయూహెచ్ విద్యార్థి ఐకాస రాష్ట్ర చైర్మన్, డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రతిభ పురస్కర్ అవార్డ్ గ్రహీత ఎరవెల్లి జగన్ అన్నారు. ఘనంగా ప్రపంచ మేధావి డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ లో, కెపిహెచ్బి కాలనీ, కూకట్ పల్లి లో జేఎన్టీయూహెచ్ విద్యార్థి ఐకాస రాష్ట్రచైర్మన్, డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రతిభ పురస్కర్ అవార్డ్ గ్రహీత ఎరవెల్లి జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ విద్యార్థి ఐకాస చైర్మన్, డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రతిభ పురస్కర్ అవార్డ్ గ్రహిత ఎరవెల్లి జగన్ కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాండ్ దగ్గర విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని యూనివర్సిటీ విద్యార్థులుగా విద్యార్థి సంఘాలుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి, నినాదాలతో నివాళులు అర్పించారు. అదేవిదంగా నాల్గవ ఫేస్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి, తదనంతరం కూకట్ పల్లి లో ఉన్న విగ్రహం దగ్గరకు వెళ్లి నివాళులు అర్పించడం జరిగిందని తెలియజేసారు. ఈ సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రతిభ పురస్కార్ అవార్డ్ గ్రహిత ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడడమే మానవత్వం అని అంబేద్కర్ అన్నారని, అలా కాకుండా సాటి మనుషులను హీనంగా చూస్తూ, పక్షులను, జంతువులను ప్రేమించే విచిత్రమైన సంస్కృతి భారతదేశంలో పెరుగుతుందని, ఇది ఇలాగే కొనసాగితే మానవ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికి అంబేద్కర్ ను అర్థం చేసుకోవాలంటే తను రాసిన రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవాలి. అది ఇంకా భారతీయుల మనసులలోకి, మెదళ్లలోకి చేరలేదు. అది కేవలం కొంతమంది చేతుల్లో ఆభరణంగానే ఉంది. దీని ప్రతిఫలాల కోసం సామాజిక, సాంస్కృతిక, రాజకీయ ఉద్యమం జరగాలి. అందుకు విద్యావంతులు, మేధావులు, ఉద్యోగస్తులు, రచయితలు భాగస్వామ్యం కావడమే బాబాసాహెబ్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు, జై భీమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. ఎల్. ప్రసాద్, కెపిహెచ్బి దళిత ఐక్యవేదిక నాయకులు మైకేల్, ఎస్సి ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు బాబ్జి కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పవన్, బీజేపీ దళిత మోర్చా నాయకులు చిన్నదేవ సహాయం, సొలొమోన్, జాన్ మోజెస్, ఎస్ఫ్ప్ఎఫ్ ప్రెసిడెంట్ రాహుల్ నాయక్, సాగర్, బంజారా సంఘం నాయకులు లకావత్ భానుప్రకాష్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, రూప్ సింగ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు భైరం ప్రేమ్ కుమార్, అజేయ్, ప్రదీప్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మండలం పెద్ద తుప్పరలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### - పాల్గొన్న మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, సర్పంచ్ సుమలత రాజు యాదవ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా** శంషాబాద్ మండలం పెద్ద తుప్రా గ్రామంలో అట్టహాసంగా జరిగిన అంబేత్కర్ 135 జయంతి వేడుకలు. భారత రాజ్యాంగ కర్త, బహుముఖ ప్రజ్ఞాషాలి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేత్కర్ 135వ జయంతిని గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, వార్డు సభ్యుల ఆధ్వయం లో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు శంషాబాద్ మండలం మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్, పెద్ద తుప్పర సర్పంచ్ సుమలత రాజు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ బాబా సాహెబ్ జీవితం మన భారత దేశ చరిత్ర లో స్వర్ణ అక్షరాలతో లిఖితమైందని, బహుజన వాదానికి వారు చేసిని కృషి ని కొనియాడారు వారి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఎస్సీ కమిషన్ మెంబెర్ చిలకమ్రి నర్సింహా, మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డు సభ్యులు, అశోక్, నరేష్, శివ, చిన్న కేశవ్ రాజు, గ్రామ అధ్యక్షులు శశికాంత్, నాయకులు బొగ్గుల లక్ష్మయ్య, అంకం కుమార్ యాదవ్, గోపాల్ నాయక్ దాసు, దిద్యాల గౌతమ్, దిద్యాల కుమార్, దిద్యాల నర్సింహా, మైల కుమార్, సాయి బాబా, నల్లోల కృష్ణ, సురేష్, రాములు, శ్రీ చరణ్, మైల శివ, నగేష్, చిర్ర రాజు, చిర్ర దాసు, నవీన్ వంశీ, గిరి వర్ధన్, మోడీ బద్రి , శ్రీనివాస్, రవి తదితరులు పాల్గున్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలి

### -బాలాజీనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు సాదు ప్రతాప్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ లో విజయ దుర్గ టిఫిన్ సెంటర్ దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి కేక్ కట్ చేసి అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆయన చూపిన మార్గం, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ఆయన చేసిన సేవలను స్మరించుకుంటు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని ఆయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ చంద్రరెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు



రామాంజనేయులు, రాజు మన్నే, జిటి వెంకన్న, రామాంజనేయులు ఐబీమ్, బండి సుధ, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, గురవయ్య, కుటుంబ రావు, దల్లి నాయుడు, రాజేంద్ర, రాజశేఖరరెడ్డి, రాంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు..!

### - సమాన సమాజమే నిజమైన నివాళి
### - ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని, సమానత్వం, స్వేచ్ఛకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 135వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏప్రిల్ 14 భారతదేశం తలవంచి నమస్కరించే రోజు అని అన్నారు. మహారాష్ట్రలోని మహూలో 1891లో జన్మించిన భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ సామాన్య కుటుంబంలో 'పుట్టి అసామాన్య వ్యక్తిగా ఎదిగారని తెలిపారు. "చరిత్రను సృష్టించిన మహానుభావుల్లో అంబేద్కర్ ఒకరు... కోట్లాది ప్రజల గుండె చప్పుడే ఆయన" అని కొనియాడారు. విగ్రహాలకు దండలు వేయడం మాత్రమే కాకుండా, ఆయన కలగన్న సమాన సమాజాన్ని నిర్మించడమే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ జడ్పిటిసి సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించిన నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**-రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి**

**-శంషాబాద్, సంఘీ గూడలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూజల మాలలు వేసి నివాళులు అర్పించిన కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించిన నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్, సంఘీ గూడలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అన్నారు. ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని, సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడని, బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశ నిర్మాణంలో ఆయన పాత్ర అద్వితీయమని అన్నారు. అంబేద్కర్ అపారమైన మేధస్సు, కుల నిర్మూలన పోరాటం, దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఎంతో చేసిన కృషి చేశారాని అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపి, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి, భారతదేశ ప్రగతికి బాటలు వేశారని పేర్కొన్నారు. వారి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షులు కొనమొల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు బుర్కుంట సతీష్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, మల్లేష్ ముదిరాజ్, రాజేందర్, వెంకట్ రెడ్డి, జయసింహా, వీరమల్ల హన్మంత్ ముదిరాజ్, రమేష్, గుంటి చరణ్, శేఖర్ యాదవ్, జనార్ధన్ యాదవ్, బిక్షపతి యాదవ్, మహేందర్, అర్జున్ యాదవ్, శంకరయ్య, నాగరాజు, శ్రీశైలం యాదవ్, కుమార్ యాదవ్, పాండురంగారెడ్డి, యాదగిరి, అర్జున్, యాదయ్య, సురేష్, బాలరాజ్ గౌడ్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**-రాజ్యాంగ విలువలపై పిల్లలకు అవగాహన కల్పించిన జిట్టా సునీల్ కుమార్ యాదవ్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర సమన్వయకర్తగా, సంస్థాపనా బాధ్యతలు నిర్వహిస్తున్న జిట్టా సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కుకట్‌పల్లి, ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో "నేను కూడా అంబేద్కర్" అనే ప్రేరణాత్మక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి రిషికేష్ రెడ్డి ముఖ్య అతిథిగా, తెలంగాణ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్, ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విశిష్టంగా నిలిపారు. ఈ సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ జీవితం, ఆలోచనలు, ఆయన స్థాపించిన విలువలను పిల్లలకు పరిచయం చేసి, వారిలో సామాజిక బాధ్యత, చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. సభలో ప్రసంగించిన రిషికేష్ రెడ్డి, డా. అంబేద్కర్ శక్తివంతమైన నినాదం "ఎడ్యుకేట్, ఆర్గనైజ్, ఆగిటేట్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఆ సిద్ధాంతాలను తమ దైనందిన జీవితంలో ఆచరణలో పెట్టాలని పిల్లలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా సునీల్ యాదవ్ పిల్లలందరికీ భారత రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించి, రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యతను అవగాహన చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం అనే అంబేద్కర్ దృష్టికోణాన్ని పునరుద్ఘాటించారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జరిగిన వేడుకలకు తెలంగాణ దళిత సంక్షేమ సంగ నాయకుల ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప దూరదృష్టి కలిగిన నాయకుడని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే, అంబేద్కర్ చూపిన సమానత్వం, విద్య, స్వాభిమానము, సామాజిక న్యాయం అనే మార్గంలో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అవగాహన చేసుకుని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, వేముల మహేష్, జెన్నీసునీల్, పండుగ సూర్య, నరేశ్, ఎస్. సుధీర్, ఆర్. దీపక్, పోలెబోయిన శ్రీనివాస్, బంద్రెడ్డి రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- అంబేద్కర్ జయంతి వేడుకల్లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ**



**చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమంలో ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. నిర్లక్ష్యం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కారు నడిపేటప్పుడు సీట్‌బెల్ట్, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. దేశంలో ప్రతి సంవత్సరం లక్షన్నర మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మృతి చెందుతున్నారని తెలిపారు. ఈ ప్రమాదాల్లో అధిక శాతం నిర్లక్ష్యమే కారణమని పేర్కొన్నారు. డ్రైవింగ్‌లో నియమాలు తెలుసుకోవడం కాకుండా వాటిని పాటించడం ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ సతీష్, సీఐ భూపాల్ శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ, పిఏసీఎస్ చైర్మన్లు, సీనియర్ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**ఎంఈఎస్ కాంప్లెక్స్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిన్నపిల్లలకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేసి కేక్ కట్ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు, అధికారులు**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 14.(ప్రజా జ్యోతి):**భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ ప్రదాత బి. ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను ఎంఈఎస్ కాంప్లెక్స్ ఎస్సీ--ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో సీడబ్ల్యూ, ఆర్మీ ఆఫీసర్లు, ఎయిర్ ఫోర్స్ అధికారులు ఇతర ప్రముఖులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చిన్నపిల్లలకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసి, వారి మధ్య కేక్ కట్ చేసి ఆనందంగా వేడుకలు జరిపారు. అనంతరం పాల్గొన్న వారందరికీ మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ--ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి, జనరల్ సెక్రటరీ ఉమా మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబెడ్కర్ సేవలు చిరస్మరాణీయం...పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబెడ్కర్ దేశానికి చేసిన సేవలు చరస్మరణీయమని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. అంబెడ్కర్ జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట లోని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో ముత్యం వెంకట్ రెడ్డి, తాటి కిరణ్, లక్ష్మణ్ , కే. యాదగిరిశరత్ రెడ్డి, రాజిరెడ్డి, జగదీష్, పండు గౌడ్, మల్లేష్ యాదవ్, జగన్మోహన్ రెడ్డి, బాల్రెడ్డి, ఆంజనేయులు, అంజి, బండారి నాయన తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా 3 వేల మందికి మజ్జిగ పంపిణీ చేసిన జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, ఎల్. బి. నగర్ రింగ్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహం వద్ద జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 3 వేల మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, ఎల్. బి. నగర్ భారాస పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వం, సేవా భావం ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వేసవి తీవ్రతలో ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గంట సతీష్ కుమార్, ఉంద్రాతి రవి, దేరంగుల క్రాంతి కుమార్ మరియు వారి మిత్రబృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి శ్రీనివాస్ గౌడ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన గొప్ప మహానేత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారిని కొనియాడారు రాజ్యాంగాన్ని రచించి సమానత్వం ,న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**

**- అగ్నిమాపక కేంద్రంలో అవగాహన కల్పిస్తూ పోస్టర్ విడుదల**



**చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, అగ్నిమాపక సీఐ ఎం. రవీందర్ రెడ్డి సూచించారు. అగ్నిప్రమాద వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల అగ్నిమాపక కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలు ఎక్కువగా అజాగ్రత్త వల్లే జరుగుతున్నాయని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. 1944 ఏప్రిల్ 14న ముంబయి విక్టోరియా డాక్ యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం ప్రజల్లో అవగాహన పెంపొందించడం, అగ్నిప్రమాదాల నివారణపై చైతన్యం కల్పించడం అని పేర్కొన్నారు. ఇంట్లో వస్తువులను సక్రమంగా అమర్చుకోవడం, చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు అందుబాటులో ఉంచకపోవడం, సిగరెట్ ముక్కలు ఆర్పకుండా వేయకపోవడం, ఐఎస్ఐ ప్రమాణాల ఎలక్ట్రికల్ పరికరాలు మాత్రమే వినియోగించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్యాస్ లీక్ అనుమానం ఉన్నప్పుడు విద్యుత్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయకుండా వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్‌లో ఫైర్ అలారాలు, స్మోక్ డిటెక్టర్లు, సురక్షిత ఎగ్జిట్ మార్గాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరిగితే భయపడకుండా నేలపై దొర్లడం, కాలిన భాగాలపై చల్లని నీరు పోయడం వంటి ప్రాథమిక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, కౌన్సిలర్లు, శైలజ ఆగి రెడ్డి, కృష్ణనాయక్, కుర్వ మంగమ్మ మల్లేష్, మంగలి కళ్యాణి యాదగిరి, సుచిత బల్వంత్ రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా పడాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియకత్ , బుర్ల మహేష్, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి దుర్గా దాస్, కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహ, శివకుమార్, రమేష్, రవీందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం

**- చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల విముక్తికి పునాది వేసి, ఆధునిక భారత నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 కోట్లాది అణగారిన వర్గాల విముక్తికి ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన చరిత్రాత్మక దినమని, అంబేద్కర్ ఒక కులానికో ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదని ఆయన యావత్ భారత జాతికి నాయకుడని తెలిపారు. రాజ్యాంగం ఆయన దేశానికి అందించిన అమూల్యమైన కానుక అని, దాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మన్ రాములు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచులు, మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, శంకర్, ఉప సర్పంచులు, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్, లియకత్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, ప్రమోద్, రాఘవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ : అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక న్యాయానికి మార్గదర్శి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మసీద్ బండ గ్రామంలోని విగ్రహానికి పూలమాల వేసి నమసుమంజలరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ కోట్లాది పీడిత, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ,సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కృషి అపారమని, ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారని అన్నారు. తద్వారా అందరికి సమాన హక్కులు,అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దళితుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. సభాపతి స్థానాన్ని దళితవర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంది అని అన్నారు. 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందామని తెలిపారు. విద్య, హక్కులు, అవకాశాల్లో సమానత్వం సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు. ఈ జయంతి సందర్భంగా మసీద్ బండ లోని మాదిగ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్,సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్,మారబోయిన మహేష్ కుమార్ యాదవ్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ గోపాల్, ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్,లావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# అందుకో దండాలు బాబా అంబేడ్కరా..

**- అట్టహాసంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- అయ్యవారిగూడలో ఘనంగా అంబేద్కర్ జయంతి**



**యాచారం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** సామాజిక న్యాయానికి ప్రపంచ వ్యాప్త చిహ్నమైన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను మంగళవారం మండల వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు జై భీమ్ నినాదాలతో జోహార్లు అంటూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందుకో దండాలు బాబా అంబేద్కరా, బడుగు జీవుల అడుగుజాడవు నీవు అంటూ అట్టహాసంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యవారిగూడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి యూత్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారంతా మాట్లాడారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడి సామాజిక న్యాయానికి మార్గదర్శిగా నిలిచిన మహనీయుడు అని కొనియాడారు. ఐక్యరాజ్యసమితి అంబేద్కర్‌ను ప్రపంచ మేధావిగా గుర్తించడం ప్రపంచానికే గర్వకారణం అన్నారు. అంబేద్కర్ అవమానాలు ఎన్నో ఎదుర్కొని దేశాలు ఎన్నో తిరిగి, శాస్త్రాలు ఎన్నో చదివి అన్ని వర్గాలలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన మహోన్నతుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొప్పు వెంకటస్వామి, సర్పంచ్ నక్క అలివేలు వెంకటేష్ ,ఉపసర్పంచ్ కిషన్ నాయక్ , పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ , నక్క పాండరి తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ మారేడుపల్లిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ

**-జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 14.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వెస్ట్ మారేడుపల్లి వాల్మీకి నగర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని మంగళవారం జయంతి సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా వారి ఆశయాలను కూడా సమాజంలో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడు మాత్రమే కాకుండా భారత జాతి మొత్తానికి నాయకుడని పేర్కొన్నారు. ఆయన శక్తి సామర్థ్యాలను గుర్తించి భారత రాజ్యాంగ రచన బాధ్యతను అప్పగించారని, ఆ బాధ్యతను అంబేద్కర్ సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశం నేడు బలమైన స్థితిలో ఉండడానికి ఆయన రచించిన రాజ్యాంగమే కారణమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దాల నర్సింహ, సంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**- కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ**

**- మూడో వార్డులో ఘనంగా 135వ జయంతి వేడుకలు**

**చేవెళ్ల, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని 3 వ వార్డు కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ పిలుపునిచ్చారు. చేవెళ్ల మున్సిపాలిటీ మూడో వార్డులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ మాట్లాడుతూ.. అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని, అయితే ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక అసమానతలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడి, బడి, గ్రామాల్లో కులాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరుతాయని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ కరికే ఈశ్వర్ జీ, బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యులు సామ మాణిక్య రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు హరిజన్ రామకృష్ణ, కరికే రవీందర్, మాజీ సర్పంచ్



కంకటి శామలయ్య, ఏదిరే రాములు, మంగలి నర్సింలు, సామ విఠల్ రెడ్డి, సామ కృష్ణరెడ్డి, అంగరెలి రాజు, కె. రామదాస్, చీర రమేష్, కె. గోపాల్, ఎస్. మహిపాల్ రెడ్డి, బి. శ్రీనివాస్ గౌడ్, జె. నరేందర్ గౌడ్, బి. లక్ష్మీనారాయణ గౌడ్, కె. శ్రీనివాస్, ఏదిరే రవీందర్, కె. మల్లేష్, కె. రవి తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ పోలీసులతో శంషాబాద్ విమానాశ్రయంలో వ్యక్తి హల్చల్

**-ఎయిర్‌పోర్టులో తిరుగుతుండగా వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సిఎస్ఐ పోలీసులు**

**- ప్రేమ, పెళ్లి పేరుతో అమాయకుల యువతిలే టార్గెట్**

**- కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన ఎయిర్పోర్ట్ పోలీసులు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ఎయిర్పోర్టులో సిఐఎస్ఎఫ్ డ్రెస్ వేసుకొని ఎయిర్పోర్ట్ లో హల్చల్ చేస్తున్న గా పోలీసులకు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకోవడంతో ఓ నకిలీ సీఐఎస్ఎఫ్ అధికారి గుట్టు రట్టైంది. శంషాబాద్ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ తెలిసిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి, తాను సీఐఎస్ఎఫ్ అధికారిగా పనిచేస్తున్నానని అందరినీ నమ్మిస్తున్నాడు. అందుకోసం ఖరీదైన యూనిఫాం, నకిలీ ఐడీ కార్డులను కూడా సిద్ధం చేసుకున్నాడు. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్లో అదే యూనిఫాంలో హడావిడి చేస్తూ సిఐఎస్ఎఫ్ అధికారుల కంటపడ్డాడు. అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన సిబ్బంది విచారించగా, అతను నకిలీ అధికారి అని తేలింది. బాలకృష్ణ మ్యాట్రిమోనీ వెబ్సైట్లలో తన పోలీస్ యూనిఫాం ఫోటోలను అప్లోడ్ చేసి యువతులకు వల వేయడంలో ఇతను సిద్ధహస్తుడు. ఇప్పటి వరకు దాదాపు 50కి పైగా యువతులను పెళ్లి పేరుతో మోసం చేసినట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. అమాయక మహిళలను నమ్మించి వారి నుంచి



భారీగా నగదు, నగలు వసూలు చేసి ఎవరికీ కనిపించకుండా పోవడం బాలకృష్ణ స్పెషాలిటీ. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతని వద్ద ఉన్న యూనిఫాం, నకిలీ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు.

# డబిల్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మేడ్చల్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** మేడ్చల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలుమేడ్చల్ మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దుడ్డు మాణిక్యరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డబుల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. యువత ఆయన ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్పన మాణిక్యరావు, అఖిల సాయికుమార్ పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. అలాగే నాయకులు దామోదర్ రెడ్డి, దుడ్డు ప్రేమ్ కుమార్, కొమ్ము రాంచందర్, దుడ్డు శంకరయ్య, దుడ్డు డేవిడ్, కొమ్ము శ్రీనివాస్, పానుగంటి ప్రసాద్, గోషిక లచ్చయ్య, తాళ్ల హరి ప్రసాద్, పానుగంటి ప్రవీణ్ కుమార్, పానుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన స్నేహం.. ఆపదలోను స్నేహ హస్తం

**- ఆపదలో ఉన్న స్నేహితునికి స్నేహితుల అండ**

**- రూ. లక్షసాయం అందించిన మిత్రుల ఔదార్యం**

**- కలిసి ఉంటే స్నేహానికి మించిన సంపద లేదు**

**యాచారం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల అంటూ ఆపదలోనన్న తమ స్నేహితునికి స్నేహ హస్తం అందించడంతో వారి స్నేహం వెల్లి విరిసింది. మేడిపల్లికి చెందిన బొగ్గుల కేశవరెడ్డి అనారోగ్యంతో ఉంటూ ఆపరేషన్ చేయించుకున్నాడు. కేశవరెడ్డి అనారోగ్య విషయం తెలుసుకున్న మేడిపల్లి జడ్పీ హైస్కూల్ కు చెందిన 2001 ఎస్ఎస్సి స్నేహితులు తన స్నేహితుడైన కేశవరెడ్డికి అండగా నిలిచారు. కేశవరెడ్డికి ఎలాగైనా సాయం అందించాలన్న సంకల్పంతో వారంతా కలిసి పోగుచేసిన రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని మంగళవారం కేశవరెడ్డికి అందజేసి తమ స్నేహ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆపదలోనూ ధైర్యం వహించాలని ఓదార్చారు. తాము అందజేసిన ఆర్థిక సాయంతో కేశవరెడ్డి ఆరోగ్యం కుదుటపడాలని వారంతా ఆకాంక్షించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆపదలోనూ ఆపన్న హస్తం అందజేసుకుంటూ ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉంటామని చెప్పారు. కలిసి ఉంటే స్నేహానికి మించిన సంపద లేదన్నారు. కార్యక్రమంలో ఆర్. వెంకటేశ్ యాదవ్, కొలం అనంతరెడ్డి, జంపాల శ్రీనివాస్, ఆడాల లింగం తదితరులు ఉన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించిన

**-తెలుగుదేశం పార్టీ చెల్లెల్ల పార్లమెంటు కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా. వెంకటేష్ గౌడ్ నాయకత్వంలో శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి చందానగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా కట్టా. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... సామాజికవేత్త భారతీయులందరికీ అన్ని వర్గాలకు సమాన హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించి యావత్ భారతీయులకు మార్గదర్శిగా ఒక దిక్సూచిగా నిలిచిన వ్యక్తి మన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. శివ గౌడ్ , ముదిగొండ సుభాషిని, పోలిన. సుబ్బారావు చౌదరి కిషోర్ యాదవ్, శ్రీహరి యాదవ్,మధుమోహన్, హనుమంతరావు రాంబాబు,శ్రవణ్ కుమార్,నాని, భీమ్ రాజ్, మౌలా భాషా,శ్రీనివాసరెడ్డి, ధర్మయ్య, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ, వెంకటేష్ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




**జవహర్ నగర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జవహర్ నగర్ ప్రధాన రహదారి కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ఏతర పార్టీల అధికారంలో అంబేద్కర్ కు భారతరత్న వరించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అంబేద్కర్ ను గౌరవించే విధంగా ఆయన చదివిన తిరిగిన ప్రదేశాలను పంచ తీర్థలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహనీయుని ఆశయాలు కొనసాగే విధంగా రాష్ట్ర ప్రజలు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

**మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు**

**మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్**



**ఎల్బీనగర్( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బైరామలగూడ మరియు కర్మాన్ ఘాట్ చౌరస్తాల్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంఘ నాయకులు నరేష్, రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో "లింగోజిగూడ మాజీ కార్పొరే టర్ ముద్రబోయిన శ్రీనివాసరావు," సినీ నటులు పసునూరి శ్రీనివాస్ గుప్త, "మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్" తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే పప్పీ సుధాకర్, సురేష్, సుందూరు సతీష్, వెంకటేష్ మరియు వివిధ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### - ఎం.వి కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎం బి కృష్ణ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి మరువలేనివి అని ఆయన అన్నారు. యువత ఆయన ఆశయాల అనుసరించి సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శం

### - కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి



**చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారతరత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శమని పామెన వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డు పామెనలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను సమాజంలో బలంగా నాటిన గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. ఆయన చూపిన బాటలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ఎర్ర గోపాల్ యాదవ్, విజయ్, యాదయ్య గౌడ్, నరేందర్ రెడ్డి, కృష్ణమోహన్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు.

## పిడుగుపాటుతో పాడి ఆవు, కాడెద్దులు మృతి

### - ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి





**చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సోమవారం రాత్రి ఈదురుగాలులు, ఉరుములు--మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ ఘటనలో పిడుగుపాటుకు పాడి ఆవు, కాడెద్దులు మృతి చెందడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల మున్సిపల్‌కు చెందిన వడ్డె జంగయ్య తన కాడెద్దులు, ఒక పాడి ఆవును పొలంలో చెట్టు కింద కట్టేసి ఇంటికి వెళ్లగా అర్ధరాత్రి పిడుగు పడటంతో అవి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అలాగే మున్సిపల్ పరిధి పామెన (8 వ వార్డు)కు చెందిన గోల్కొండ వెంకటేష్ పాడి ఆవును పొలం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లగా పిడుగుపాటుకు ఆవు మృతి చెందింది. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి తిరుపతి రెడ్డి చెందిన పశువులను పరిశీలించారు. పశువులకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిలుకూరులో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

### - యువతకు మార్గదర్శి డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు
### - అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కనగళ్ల సన్నీ కిషోర్

**మొయినాబాద్: ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** చిలుకూరు గ్రామంలో 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కనగళ్ల సన్నీ కిషోర్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్, 1వ వార్డు కౌన్సిలర్ చదువు శ్రీలత రామచందర్ ముదిరాజ్, 19వ వార్డు కౌన్సిలర్ జగపతి, గునుగుర్తి శిరీష కిరణ్, గౌర



అనసూయ నరసింహ తదితర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వేడుకలు శాంతియుతంగా, ఉత్సాహభరితంగా కొనసాగాయి. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ గ్రామంలో స్ఫూర్తిదాయక వాతావరణం నెలకొంది.

# అల్వాల్-- అంబేద్కర్ జయంతి ఘనంగా

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాళులు --
### అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం



**అల్వాల్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )** అల్వాల్ లో జై భీమ్ నినాదాల మధ్య భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆల్వాల్, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారేనని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే దేశంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు లభిస్తున్నాయని, అనేక మంది ఉన్నత స్థానాలను అధిరోహించగలుగుతున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతలపై నిలిచాయని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. "ఎడ్యుకేట్ , ఆగిటేట్ , ఆర్గనైజ్ (బోధించు, పోరాడు, సమీకరించు)" అనే అంబేద్కర్ మార్గదర్శక సూత్రం ప్రతి ఒక్కరి జీవితంలో అమలు కావాలని ఆయన ఆకాంక్షించారు. సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేతకు శతకోటినమస్కారాలు అర్పించారు. దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్నామని, దళిత విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, ఉపకార వేతనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే కులాంతర వివాహాలకు రూ. 2. 50 లక్షల ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని వివరించారు.

# బిష్కెక్‌లో ఐస్ హాకీ ఆసియా కప్‌కు ఎంపికైన తెలంగాణ యువ క్రీడాకారుడు ముటుపూరిసాయి చంద్ర

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి )** హైదరాబాద్ తెలంగాణ క్రీడా రంగానికి గర్వకారణంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. రాష్ట్రానికి చెందిన యువ క్రీడాకారుడు ముటుపురి సాయి చంద్ర (18) ప్రతిష్టాత్మక కోసం భారత జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఈ టోర్నమెంట్ , లో ఏప్రిల్ 24 నుంచి మే 4 వరకు జరగనుంది. గోల్‌కీపర్‌గా తన ప్రతిభను చాటుకున్న సాయి చంద్ర, ఈ ఎంపికతో అరుదైన ఘనతను సాధించాడు. తెలంగాణ నుంచి ఈ టోర్నమెంట్‌కు ఎంపికైన తొలి ఆటగాడిగా నిలవడమే కాకుండా, దక్షిణ భారతదేశం నుంచి తొలి గోల్‌కీపర్‌గా చరిత్ర సృష్టించాడు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి చూపిన సాయి చంద్ర, క్రమశిక్షణతో కృషి చేస్తూ ఐస్ హాకీ వంటి అరుదైన క్రీడలో తనదైన ముద్ర వేశాడు. దేశ స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకొని, అంతర్జాతీయ వేదికపై భారత జెండాను ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా క్రీడా వర్గాలు, స్థానిక ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, అంతర్జాతీయ పోటీలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.




# మచ్చ బొల్లారం అంబేద్కర్ నగర్‌లో జయంతి వేడుకలు ఘనంగా

### - మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాళులు -
### - అంబేద్కర్ ఆశయాలు యువత ఆచరించాలి

అల్వాల్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం అంబేద్కర్ నగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలు, నాయకులు, యువత భారీగా పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం అంతటా "జై భీమ్" నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడి హక్కులను కాపాడే దిక్సూచి అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అంబేద్కర్ జీవితాంతం పోరాడారని కొనియాడారు. యువత అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని, విద్యను ఆయుధంగా మార్చుకుని సమాజంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



"బోధించు, పోరాడు, సమీకరించు" అనే ఆయన సూత్రం ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో,సిఎల్ యాదగిరి, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎన్ అశోక్ రెడ్డి,తదితర నాయకులతో పాటు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ?

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని పలు డివిజన్లలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ వద్ద హెచ్ఎంటి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల తో పాటు సూరారం, జీడిమెట్ల విలేజ్ , కొంపల్లిలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమసమాజ స్వాప్నికుడు అని, దళిత బహుజన వర్గాలకు ఎనలేని కృషి చేసిన ఆశాజ్యోతి, భారతదేశానికి దృఢమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని, అంటరానితనం, అస్పృశ్యతా వంటి అసమానతలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు, వారి ఆశయ సాధకై మనమందరం ముందుకు సాగాలని తెలియజేశారు...అదేవిధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్



ప్రక్కన ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

### మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ నివాళులు - బీఆర్ఎస్ నాయకుల పాల్గొనరు



**అల్వాల్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )**అల్వాల్ లో డక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ నగర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గౌరవప్రదంగా నివాళులు సమర్పించారు. ఆమెతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా పాల్గొని మహానేత సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడి హక్కులను కాపాడే గొప్ప గ్రంథమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. "బోధించు, పోరాడు, సమీకరించు" అనే అంబేద్కర్ సూత్రం సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని ఆమె అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, యువత విద్యపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. మహానేత చూపిన మార్గంలో నడవడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.

## గ్రామాలు, వార్డుల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### - విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు
### - పండుగ వాతావరణంలో జయంతి సంబరాలు

**చేవెళ్ల, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు చేవెళ్ల మండలంలోని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మల్కాపూర్ 4 వ వార్డు, కౌన్సిలర్ బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి ఊరెళ్ళ వార్డులో కౌన్సిలర్ దూత మల్లేష్, సువర్ణ చందు, మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి,, ఆలూరు, అంబేద్కర్ సంఘం నాంచేరి సర్పంచ్ ఫులు మామిడి అశోక్, రావులపల్లి సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ కమ్మెట సర్పంచ్ పద్మమ్మ కౌకుంట్ల, గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో రేగడి ఘనపూర్ సర్పంచ్ తిప్పని మాధవి రామ్ రెడ్డి, ముడిమ్యాల గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, వెంకటేష్ వివిధ పార్టీల నాయకులు తదితర గ్రామాల్లో వేడుకలు ఉత్సాహభరితంగా, అంబరాన్ని తాకేలా నిర్వహించారు. జయంతి సందర్భంగా గ్రామాల్లో ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది.



పలుచోట్ల ప్రత్యేక పూజలు, ర్యాలీలు, సభలు నిర్వహించగా, నాయకులు అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను స్మరించుకున్నారు. పలువురు మాట్లాడుతూ.. సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం కోసం అంబేద్కర్ చేసిన కృషి యావత్ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజం ముందుకు సాగితేనే ఆయన ఆశయాలు సార్థకమవుతాయని తెలిపారు. గ్రామాలు, వార్డులలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమాలన్నీ ఉత్సాహభరితంగా, పండుగను తలపించేలా సాగాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### మండల అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు తావునాయక్
### రైతులకు అండగా నిలబడేలా వేదిక కానున్న మహాసభ

**యాచారం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** నేడు జరగనున్న రైతు సంఘం జిల్లా మూడవ మహాసభలను రైతులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, తావు నాయక్ చెప్పారు. మండల కేంద్రంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 15న పోల్కంపల్లిలో జరిగే జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలన్నారు. రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పంటలకు పెట్టుబడులు పెట్టి పండిన పంటకు గిట్టుబాటు ధరలు రాక ప్రభుత్వం కొనుగోలు చేయక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులంతా ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి వడ్డీలకు అప్పులు చేస్తున్నారని తెచ్చిన డబ్బులకు అప్పులు కట్టలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. రైతులకు అండగా నిలవడానికి ఈ మహాసభ వేదిక కానున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి మహాసభలు జరగనున్నాయన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ మరియు సాయి నగర్ ప్రాంతాల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వానికి ప్రతీక. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి"అని తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యువజన నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ గారి మార్గంలోనే నడవాలి.

### -గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి
### -భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ 135 జయంతి సందర్భంగా ఆ మహోన్నత వ్యక్తిత్వానికి మా వినమ్ర నివాళులు



**షాబాద్ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి )**షాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రధాన్యతపై ఆయన చేసిన దారిలోనే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ గారి సేవలు అపారమని ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, బీ.సీ సేన అధ్యక్షుడు బర్క కృష్ణ, సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి, గుండాల అశోక్, ప్రభాకర్ రెడ్డి, లావణ్య చెన్నయ్య,నాయకులు తమ్మలి రవీందర్, రాహుల్, నర్సింలు, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌరీశ్వర్, చంద్రపాల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు...

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా షాబాద్ మండల



కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు అందజేశారు. జై భీమ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జడల రాజేందర్ గౌడ్, సర్పంచ్ గుండాల అశోక్, మాజీ సర్పంచులు కల్వకోలు వెంకట్ యాదవ్ తమ్మలి రవీందర్, నాయకులు తొంట వెంకటయ్య, రామచందర్, కమ్మరి శ్రీను, అన్వర్, జంగయ్య, మంగలి సత్యం, ముక్రంఖాన్, వెంకటేష్, రాపోలు నర్సింలు, కిరణ్, కరుణాకర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి చిన్నారుల నివాళులు



**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సున్నపు చరిత సున్నపు మాన్విత్ పూలమాలవేసి నివాళు లర్పించారు.

## బాకారం జాగీర్‌లో అండర్ డ్రైనేజ్ పనులకు శ్రీకారం

### -ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్

### -గ్రామాభివృద్ధికి దశలవారీ చర్యలు ప్రారంభం



**మొయినాబాద్ : ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో 5వ వార్డులో నెలకొన్న అండర్ డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ చర్యలు చేపట్టారు. కొంతకాలంగా డ్రైనేజ్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యుడు రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ కలిసి ప్రారంభించారు. పనుల ప్రారంభం సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను దశల వారీగా పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి గౌడ్, శ్రీకాంత్, గజానంద్ రెడ్డి, తిరుపతి, కరోబర్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున హాజరై పనుల ప్రారంభానికి మద్దతు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### - ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను హబ్సిగూడ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు దేశంలో అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరిపే శంకర్ వంజరి మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా ప్రముఖ నాయకులు శ్రీనివాస్ చారి, బాలయ్య, జాంగిర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జై భీమ్ నినాదాలతో పరిసరాలను హోరెత్తించారు.

## భారతీయులకు పవిత్ర గ్రంధాన్ని అందించిన డా: బి.ఆర్ అంబేద్కర్

### మాస పత్రిక ప్రధాన సంపాదకులు బెలిద జగన్మోహన్ గుప్త

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

భారతదేశంలో జన్మించిన ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలను తెలుసుకొని బాధ్యతాయుత భారతీయ పౌరుడిగా ఎదిగేలా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతీయులకు అందించిన పవిత్ర గ్రంథం రాజ్యాంగం అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ తెలంగాణ స్టేట్ విద్యావిషయ అధికార మాస పత్రిక ప్రధాన సంపాదకులు బెలిద జగన్మోహన్ గుప్తా ఆధ్వర్యంలో కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ పెద్ద మారు రాఘవేందర్, సరూర్నగర్ మండలం ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్,హయత్ నగర్ మండల అధ్యక్షులు దీన్ దయాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భానుచందర్, తలకొండపల్లి మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, కడ్తాల్ మండల అధ్యక్షురాలు పద్మావతమ్మ, మాడుగుల మండల అధ్యక్షులు కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి నవీన్, చౌదర్ గూడా మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, కొందుర్గు మండల ప్రధాన



కార్యదర్శి వంశీధర్ రెడ్డి, కొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, రంగారెడ్డి జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు టి వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నరోత్తం రెడ్డి, జగన్మోహన్ గౌడ్, బాలాపూర్ మండల కార్యవర్గ సభ్యులు భరత్ భూషణ్, ఫరూఖ్ నగర్ మండల కార్యవర్గ సభ్యులు శ్రీధర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

### అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**యాచారం, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** నంది వనపర్తి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అంబరాన్ని ఉంటాయి. వేడుకల్లో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, ప్రముఖ తెలంగాణ కళాకారుడు ఏపూరి సోమన్న. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయమన్నారు. విద్యా ఉపాధి అవకాశాలు సంక్షేమ పథకాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని చెప్పారు. దళిత బహుజన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని చెప్పారు.



ఏపూరి సోమన్న ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్ కంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**షాబాద్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి )**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా షాబాద్ మండలం మద్దూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ గారు సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రధాన్యతపై ఆయన చేసిన దారిలోనే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ గారి సేవలు అపారమన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి సిపిఐ నాయకులు రాజేందర్ గౌడ్ గోపాల్ నాయక్ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

### - డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ఈ రోజుకీ మనకు మార్గదర్శకం

### - ఆయన చూపిన దారిలో నడిస్తేనే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యం

### - పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఏ, బి బ్లాక్ పరిధిలోని మూసాపేట్ లోని అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్, జనతానగర్ వడ్డెర బస్తి, అల్లాపూర్ లోని సఫ్దర్ నగర్, కేపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాప్, దయారుగూడా, వై జంక్షన్, బాలానగర్ రాజు కాలనీ, ఫిరోజ్ గూడా, బోయిన్ పల్లి చౌరస్తా, హస్మత్ పేట లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మాజీ కేంద్ర మంత్రి వర్యులు సర్వే సత్యనారాయణ, నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు బొల్లు కిషన్, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి



నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా కొనసాగిస్తుందని అన్నారు. యువత విద్య, చైతన్యం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్ష్యులు తూము వేణు, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్ష్యులు మేకల రమేష్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్, యుగేందర్ రెడ్డి, తూము సంతోష్ పటేల్, ఆకుల నరేందర్, నరసింహా యాదవ్, చున్ను పాషా, లక్ష్మణ్ గౌడ్, రేణుక, భారతమ్మ, షహెన్‌షా, ఎడ్ల ప్రభాకర్, నర్సింగ్ రావు, కుసుమ భోగరాజు, గోవింద్ గౌడ్, శేఖర్ గజానంద్, జిల్లా శివ, జ్యోతి, రాము గౌడ్, రమేష్, మాట్టే ప్రసన్న కుమార్, ఇమ్రాన్, సుధాకర్ రెడ్డి, రేష్మ, హనుమంత్ రావు, కర్క నిఖిల్, రాజశేఖర్ రెడ్డి, షాహిద్, అహ్మద్, ఇమ్ము, మేకల మైఖల్, రాజేష్ గౌడ్, శ్రీధర్ చారి, జిబిన్, దళిత సంఘం సోదరులు, అంబేద్కర్ యువజన సంఘము సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

# బషీరాబాద్ మండలంలో ఘనంగా135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

## ప్రపంచం మెచ్చిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,
## తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి,



**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో మంగళవారం జీవన్గి,దామర్ చెడ్, కాశీంపూర్, నీళ్లపల్లి, రెడ్డి ఘనపూర్, కొత్తల్లాపూర్ పలు గ్రామాలలో135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యానిమనోహర్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు, బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయిస్తా అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచి నందువలన తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగింది పేర్కొన్నారు,భారత రాజ్యాంగ శిల్పి విద్యావేత్త, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేత భారతరత్న అంబేద్కర్, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ,శంకరప్ప, సత్యం సార్, నర్సింలు, ఎస్పై శ్రీశైలం యాదవ్, అబ్దుల్ రజాక్, కృష్ణ, శ్రీను, బాలకృష్ణ, జనార్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్ , సురేష్ అనిల్ కుమార్ గౌడ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెల్లాపూర్ లో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ,



**దౌల్తాబాద్ ఏప్రిల్ ,(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చెల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల వారి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు,దేశ విదేశాలు తిరిగి ప్రపంచంలోనే భారతదేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పదవులు ఉద్యోగాలు పొందుతున్నారంటే కేవలం అంబేద్కర్ పుణ్యమా అని కొనియాడారు, ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమం ఎస్ఐ వేణు కుమార్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు వెంకట్ రెడ్డి. కౌన్సిలర్ కృష్ణంరాజు,మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ రోజా రమేష్,కోట్ల హన్మంత్ ముదిరాజ్, సర్పంచ్ రెడ్యానాయక్,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు,మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప,సర్పంచ్ మాణిక్యాప్ప, సర్పంచ్ పద్మా వెంకట్రాములు,ఉప సర్పంచ్ కె శ్యామప్ప,ఉప సర్పంచ్ కోమటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేశం, జిపివో లింగప్ప,మాజీ సర్పంచ్ శరణయ్య , మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ పకిరప్ప. మాజీ సర్పంచ్ సంతోష్,మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్,సాలె నాగప్ప,కోస్గి లక్ష్మప్ప, ఈవి విధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యు రమేష్ బాబు,చెల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, వార్డు మెంబర్లు, మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు,.

# సమానత్వం కై పాటుపడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- బంట్వారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**
**- అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు దోరేటి సుధాకర్**



**బంట్వారం ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని విశ్వజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు దోరేటి సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పిడిత ప్రజల అభ్యున్నత కోసం ఆయన ఎంతో కృషి చేశారని, మానవత్వాని కై పాటుపడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి సిరిపురం ప్రభాకర్, కార్యదర్శి భూషణ్ గారి రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బార్వాద్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, స్థానిక ఎస్ఐ విమల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నుర్నంపల్లి నర్సింలు, జంగంగారి ఆశయ్య, ఆనందం, నర్సింలు, ప్రకాష్ గౌడ్, మచ్చేందర్, రాజయ్య, జైహింద్, శివకుమార్, సుధాకర్, బల్వంత్, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరంపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మోమిన్ పేట్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** దేవరంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోమిన్ పేట్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పర్మనోల్ల బందయ్య మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరానికి ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు ఎం. ప్రేమ్ కుమార్, వార్డు సభ్యుడు కరుణాకర్ రెడ్డి, అశోక్ రాజు, లక్ష్మణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.అలాగే గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ వేడుకలు దేవరంపల్లి గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడుతూ, అంబేద్కర్ ఆశయాలను మరింత బలపరిచాయి.



# ఘనంగా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**దౌల్తాబాద్ ఏప్రిల్,14(ప్రజాజ్యోతి ):** దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలోనీ గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జన్మదినం సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అంబేద్కర్ ఫోటో కు పూలమాలవేసి ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్, సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు,యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంగన్వాడీ సిబ్బంది సేవలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అభివృద్ధి, మహిళల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ల ద్వారా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో, డిజిటల్ సేవలు అందించడంలో టీచర్లకు మరింత సౌలభ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి, మ్మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ ముడవత్ హన్మంతు, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తోపాటు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- రిజర్వేషన్లే సమాన అవకాశాల బాట**
**- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి డా. బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ల వల్లే అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి 135వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించి సామాజిక న్యాయానికి బాటలు వేశారని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత దేశ పరిపాలన సజావుగా నడవడంలో ఆయన పాత్ర కీలకమని వివరించారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు ప్రధాన సాధనమని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు ప్రారంభించామని, సంక్షేమ హాస్టళ్లలో చార్జీలు పెంపు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి చర్యలతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు సామాజికంగా, ఆర్థికంగా ప్రజలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను యువత ఆచరిస్తేనే నిజమైన నివాళి అవుతుందని సూచించారు. పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దిక్కు చూపిన, కుల మతాల కతీతంగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుబావుడు ,డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు అయన ఆశయాలను ఆచరించి సమాజ అభివృధి కి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా, అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, జడ్ పి సి ఇ ఓ సుదీర్, మార్కెట్ కమిటి చైర్మెన్ , వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఉత్సవ కమిటి సభ్యులు రామ చందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**పరిగి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా "సమాజంలో అసమానత ఉంటే స్వేచ్ఛ కూడా అసంపూర్ణంగా ఉంటుంది" అని, అలాగే "న్యాయం లేకుండా శాంతి ఉండదు" అని అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తుచేశారు.సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి హబీబ్, ఎమ్. సత్యయ్య, మహిపాల్ రెడ్డి, సత్యయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లి, రైల్వే స్టేషన్ సమీపం, అనంతగిరి పల్లి, మండలంలోని కోటాలగూడెం, పులుసు మామిడి గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అంతరాలు లేని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు అని, ఆయన ఆశయాలను ఆచరణలో పెడితే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అంబేద్కర్ సేవలు ఏ ఒక్క వర్గానికో కాకుండా దేశానికే అమూల్య సంపద అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నీళ్లపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి

**అంబేద్కర్ అందరివాడు**

**నీళ్లపల్లి సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి,**



**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన సేవలు అపారామని అన్నారు.అంబేద్కర్ ఆశలను ప్రతి ఒక్కరు అనుసరించాలని సమానత్వం, న్యాయం సోదర భావం వంటి విలువలను జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్పూర్ సర్పంచ్ నామ్యనాయక్, ఉప సర్పంచ్ రాజు, కార్యదర్శి, అంబేద్కర్ అధ్యక్షులు, ముకుందం, మల్లప్ప, రాజు, మల్లప్ప నారాయణ, గురు,ముకుంద, శ్యామ్, శ్రీనివాస్, పెంటప్ప, గ్రామ పెద్దలు, వార్డ్ మెంబర్స్, యువకులు, అంబేద్కర్ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**-రాజ్యాంగ రూపశిల్పి అందరికీ ఆదర్శనీయుడు**

**-బిజెపి రాష్ట్ర నాయకుడు ఉప్పరి రమేష్ కుమార్**

**తాండూరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :-** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు బిజెపి ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషకరమన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయుడు అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తాండూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంతో నేడు అట్టడుగు వర్గాలు కూడా ఎన్నో ఉన్నత పదవులు అనుభవించడంతోపాటు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల్లో కూడా చేరేందుకు అవకాశం ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,



బంటారం భద్రేశ్వర్,బిజెపి కౌన్సిలర్లు నాగారం మల్లేశం, బండారి శ్రీకాంత్,కిరణ్ ముదిరాజ్, బీజేపీ నాయకులు చంద్రశేఖర్,గాజుల శాంతు కుమార్,నారాయణ, బాలప్ప,సాయిలు బబ్లు తదితరులు ఉన్నారు.

# దేశానికే దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్

**-ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :-** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి దిక్సూచి లాంటి మహనీయుడని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పి మహేందర్ రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం రోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని తాండూర్ బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా రూపకల్పన చేసిన మహనీయుడని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,19వ వార్డు కౌన్సిలర్ జుంటుపల్లి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డె శ్రీనివాస్, వెంకట్ రాములు నాయక్, దేవగారి రమేష్,బిర్కట్ రఘు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# బెన్నూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి నిర్వహణపై వివాదం

**-అధికారుల నిర్లక్ష్యంపై దళిత సంఘాల ఆగ్రహంలి**

**- సర్పంచు ఉపసర్పంచ్ కు సమాచారం ఇవ్వని పంచాయతీ కార్యదర్శి**

**యాలాల (ఏప్రిల్ 14) ప్రజా జ్యోతి** ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం బెన్నూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో అధికారులు నిర్వహించకపోవడం వివాదానికి దారితీసింది.గ్రామ పంచాయతీలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం జరగకపోవడంపై స్థానిక దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ అంబేద్కర్ జయంతిని అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.అలాగే జయంతి కార్యక్రమం గురించి సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దీంతో గ్రామంలో ఈ విషయంపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు



డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# వికారాబాద్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**- ప్రతిజ్ఞ చేయించిన స్పీకర్ ప్రసాద్ కుమార్**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీసు, రవాణాశాఖల ఆధ్వర్యంలో ఎన్నేపల్లి చౌరస్తాలో "అరైవ్--అలైవ్" నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు



విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**యాలాల్ (ఏప్రిల్ 14) ప్రజా జ్యోతి**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు.మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు దేశానికి అమూల్యమైనవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంజిమల్ల రవీందర్, నాగారం పాండు గౌడ్,ఆకుల బస్వరాజ్, వార్డు సభ్యుడు మలిగేరి నర్సిములు,మలిగేరి రాజు,భాస్కర చారి,అన్నారం రాజు,కిషన్ రావు,కొప్పుల యాదప్ప,దేవుళపల్లి అనిల్, మంగళి శ్రీధర్,కుర్వ మహిపాల్, గడ్డం బాలు, నర్సిములు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.అనంతరం యాలాల్ దళిత సంఘం యువకుల ఆధ్వర్యంలో కమాల్‌పూర్ నర్సిములు, జోగు రమేష్,సందగాళ్ల



రమేష్, కొప్పుల శివ కుమార్, పల్లె హన్మంతు యువకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### - యాలాల సర్పంచ్ శివయ్య

**యాలాల : (ఏప్రిల్ 14) ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శివయ్య యాలాల ఇంచార్జ్ ఎంపీఓ ఆనంద్ రావు,ఏఎంసీ డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస్ (చిన్న),ఉపసర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య,వార్డు సభ్యులు గడ్డం బస్వరాజ్,



ఉమేష్,సురేష్,శేఖర్, లాలు గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు.

# ప్రపంచ దేశాలకే ఆదర్శనీయుడు

**-రాజ్యాంగ రూపశిల్పికి శతకోటి వందనాలు**
**-తాండూర్ పట్టణంలో 135 వ జయంతి ఉత్సవాలు**
**-బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ఆశాజ్యోతి**
**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :-** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకే ఆదర్శనీయుడని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తాండూర్ బస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి పాత తాండూర్ లోని అంబేద్కర్ పార్క్ వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తదుపరి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుచూపు ప్రణాళికతో చేసిన అవిశ్రాంత పోరాటం నేడు ప్రపంచానికి స్ఫూర్తిదాయకం అన్నారు.దేశ రాజ్యాంగాన్ని రచించి అందరి నోటా అందరివాడుగా గుర్తింపు పొందిన మహా శక్తి అని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించి విద్యావేత్తగా విదేశాల్లో తాను విశాలవంతమైన జీవితం గడుపుతూ, ఎంతో సంపద సంపాదించే అవకాశం ఉన్నప్పటి తన దేశం ప్రపంచ దేశాలకి ఆదర్శనీయం కావాలన్నా లక్ష్యాన్ని నెరవేర్చారన్నారు. తన జీవితం, సంపద కుటుంబాన్ని త్యాగం చేసిన మహనీయుడన్నారు.తాను చదివిన చదువు, తన మేధస్సు, తన ఆలోచనలను అన్ని కూడా భారతదేశ ఖ్యాతిని పెంచుతూ, భారతీయుల అభ్యున్నతికి ఉపయోగపడాలనే సంకల్పంతో ముందుకు వెళ్లిన మహనీయుడని గుర్తు చేశారు.భారతదేశం ప్రపంచదేశాల్లోనే అత్యంత శక్తివంతమైన దేశంగా గుర్తింపు పొందగలిగిందన్నారు.
ఆనాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అసమానతలు లేని సమాజం నిర్మాణం కోసం వారు చేసిన పోరాటం మరువలేనిదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యతోనే వికాసం వస్తుందనే విశ్వాసంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రగతితోనే సమానత్వం వస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.విద్యార్థులు జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగుతాయని నమ్మిన సిద్ధాంతకర్త అని గుర్తు చేశారు.నేడు యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు,ఇతర వ్యసనాలుకు బానిసలు కాకుండా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో ముందుకు సాగలని యువతకు పిలుపునిచ్చారు.బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని విజ్ఞప్తి చేస్తూ జై భీమ్ అనే నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలు చేసి రాజ్యాంగ నిర్మాతను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్,గాజుల మాదవి, మాజీ కౌన్సిలర్ శోభ రాణి, కాంగ్రెస్ నాయకుడు మల్లేశం,పలువురు కౌన్సిలర్లు,పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 జయంతి వేడుకలు

### గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్



**కుల్కచర్ల మండలం ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** నేడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాలకు అక్షర జ్ఞాని అయినటువంటి మహానుభావుడు డాక్టర్ గారి జయంతి సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు ప్రతి ఒక్క భారత పౌరుడు అంబేద్కర్ గారి జీవిత చరిత్రను జీవితంలోనే భాగంగా నేర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చా నాయక్ ,రామచంద్రనాయక్, శంకర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్ మహిళా సంఘ సభ్యురాలు ముత్యాలి బాయి, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నర్సప్ప ఆకస్మాత్తుగా మరణించడంతో మంగళవారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పోలీసు శాఖ పరంగా అందాల్సిన సదుపాయాలు త్వరితగతిన అందేలా కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వారు వెంట తాండూర్ మాజీ మార్కెట్ కమిటీ బాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 26 ఏళ్ల తర్వాత ఒక్కటైన 'నేస్తాలు'



**దౌల్తాబాద్ ఏప్రిల్, 14(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలంలోని చల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన చల్లాపూర్, ఈర్లపల్లి పూర్వ విద్యార్థులు మంగళవారం 'ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించారు. దాదాపు 26 ఏళ్ల తర్వాత మిత్రులంతా కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.?తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించి, ఆశీస్సులు తీసుకున్నారు. చిన్ననాటి ముచ్చట్లు, పాఠశాల అనుబంధాన్ని పంచుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు.?ఈ వేడుకలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, గోపాల్ నాయక్, రాములునాయక్, కిష్టయ్య తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. విందు అనంతరం ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ మళ్ళీ కలుస్తామని మొక్కుకున్నారు.

## మోమిన్ పేట్ మండలం లోని దుర్గం చెర్వు గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135.జయంతి ఘనంగా నిర్వహించరు



**మోమిన్ పేట్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు శంకర్ కార్యదర్శి మహేందర్ గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ వెల్ చల్ దుర్గం చెర్వు ఎంపీటీసీ కుశల్ కుమార్ వఞ సర్పంచ్ మల్లయ్య బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎష్ట్ర కృష్ణ యూత్ సభ్యులుమరియు నాయకులు మురళి నర్సిములు లక్ష్మయ్య సమెల్ వేమా రెడ్డి మల్లేశం శ్రీనివాస్ ముస్తప్ప ఫయాజ్ దస్తగిరి సతీష్ ప్రభు వెంకట్ రాజు పౌలు మహేందర్ రమేష్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని యువకులు అన్నదాన కార్యక్రమం
నిర్వహించడం జరిగింది రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఘనంగా చేయాలని ఒకరితో ఒకరు మాట్లాడడం జరిగింది ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశలు మరువలేమని సంతోష వ్యక్తం చేశారు.

